



# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 19 జూన్, 2026 | పేజీలు : 08


## ప్రభుత్వ పాఠశాలల్లో..
# విద్యార్థుల నమోదు పెంచాలి


కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి/చిట్యాల :** ప్రభు త్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయు లు ప్రత్యేక ఫోకస్ పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఆయన జయశంకర్ భూపాల పల్లి జిల్లా చి ట్యాల మండలం చల్లగరిక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భాగంగా కలెక్టర్ పాఠశాలలోని అ న్ని తరగతి గదు లను, మధ్యాహ్న భోజన శా లను క్షుణ్ణంగా పరిశీలించారు. వి ద్యార్థులతో ముచ్చ టించి, వేసవి సెలవులు ఎ లా గడిపారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థు లంతాపాఠశాలకు హాజరు కావాలని పిలు పునిచ్చారు. పాఠశాలలో సౌక ర్యాలు అద్భుతంగా ఉన్నప్పటికీ, విద్యార్థుల హాజరు శాతం త క్కు వగా ఉండటంపై కలెక్టర్ అసం తృప్తి వ్యక్తం చేశారు.

2 లో

## పేదల ఇళ్లను కూల్చివేసిన
# హెచ్ఎండిఏ అధికారులు

భయభ్రాంతులకు గురిచేసిన హెచ్ఎండిఏ అధికారులు

మాకు ఎలాంటి నష్టపరిహారం అందలేదు రైతుల ఆవేదన



**ప్రజాపక్షం / పటాన్‌చెరు :** పటాన్‌చెరు మండల పరిధిలోని పెద్దకంజర్ల గ్రామంలో సర్వే నెంబర్ 125 భూమిలో నిరుపేదల నివాసాలను హెచ్ఎండిఏ అధికారులు ఏలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చివేత్తలు చేపట్టడంపై నిరుపేదల రైతులు తీవ్ర భయాందోలనకు లోనయ్యారు. తమకు ఏలాంటి ముందస్తు సమాచారం లేకుండా తమ భూమిలో ఏర్పాటు చేసుకున్న నివాసాలను కూల్చివేయడం పై కొమరం గూడెం యాదమ్మ, ,కంది స్వామి, రైతులు కన్నీరు మున్నీరయ్యారు. గతంలో పేద దళితుల మైన మాకు ఇందిరాగాంధీ జీవనోపాధి కోసం ఈ భూములను కేటాయించిందని

2 లో

## చేపల వేటకు వెళ్లి ...
# వ్యక్తి మృతి



**ప్రజాపక్ష,/జగదేవ్‌పూర్:** చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మం డలంలోని అలిరాజ్‌పేటలో చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు అందించిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన ద్యాప మల్లేశం(45) అనే వ్యక్తి బుధవారం ఉదయం నిర్మల్ నగ ర్ గ్రామ సమీపంలోని మోధుగకుంటలోకి చేపల వేటకు వెల్లినట్లు తెలిపారు. ఈ క్రమంలో చేపల వేటకు వెల్లిన మల్లేశం సాయంత్రం వరకు బయటకు రాకపోవటంతో ఆందోళనకు గురై అతని కుమార్తే ద్యాప నిఖిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు గురువారం అగ్నిమాపక, గ్రామస్థుల సహకారంతో మోధుగకుంటలో గాలింపు చేపట్టగామల్లేశం మృత దేహం లభ్యమైనట్లు తెలిపారు. శవ పంచనామా అనంతరం పోస్టు మార్టం నిమిత్తం మృత దేహన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

## 'ఎస్ఐఆర్'లో బిఎల్ఓలు,..
# బిఎల్‌ఏల పాత్ర కీలకం

ఎన్నికల అధికారి,కలెక్టర్ బోర్ఖడే




**ప్రజాపక్షం/ములుగు:** ఎన్నికల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, ఎస్ఐ ఆర్ నిర్వహణలో బూత్ లెవెల్ ఆఫీసర్లు, బూ త్ లెవెల్ ఏజెంట్ల పాత్ర కీలకంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం ఎస్ఐ ఆర్ నిర్వహణ, బిఎల్ఓలు, బిఎల్ఏలు శిక్షణ తరగతుల ఏర్పాట్లపై సంబంధిత అధి కారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరి ధిలో చేపట్టనున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు బూత్ లెవెల్ ఆఫీసర్లు, గుర్తింపు పొందిన రాజ కీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలి పారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీ శుక్రవారం ములుగు, మల్లంపల్లి, వెంకటా పూర్ మండలాల వారికి ములుగు జిల్లా కలె క్టరేట్ సమావేశ మందిరంలో గోవిందరావు పేట, తాడ్వాయి మండలాల వారికి పిఎస్ ఆర్ గార్డెన్, గోవిందరావుపేటలో శిక్షణ తర గతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓ టరు జాబితా సవరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని, ప్రత్యేక ఇంటె న్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పారదర్శ కంగా, సమర్థవంతంగా

2 లో

## మూడు నెలల వేతనాలు తక్షణమే ఖాతాలలో వేయాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : మూడు నెలల వేతనాలు తక్షణమే అకౌంట్ లలో వేయాలని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ కార్మికుల అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. నర్సంపేట పట్టణంలో గురువారం తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ కార్మికుల అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ గత ఎనిమిదవ తారీకు సోమవారం హైదరాబాదు సోమాజిగూడ ప్రాంతంలో సివిల్ సప్లై కమిషనర్ కార్యాలయం ఎదుట ఏఐటియూసి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగిందని, ఆగిన 3 నెలల జీతాలు, మూడు నెలలకు ఒకసారి పెంచబడు రేట్ల ఒప్పందాలు, ఇతర డిమాండ్లపై ప్రభుత్వంచే రెండు రోజులలో ఒప్పందం చేపిస్తా అని 10 రోజులు కావస్తున్నా ఎలాంటి స్పందన లేదన్నారు. మూడు నెలలుగా జీతాలు లేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. త్వరగా అధికారులు, ప్రభుత్వం స్పందించి మా డిమాండ్ల ఒప్పందాలు చూపాలని డిమాండ్ చేశారు.

## నర్సంపేట డిపో మేనేజర్‌కు సన్మానం

ప్రజాపక్షం/ నర్సంపేట : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నర్సంపేట డిపో మేనేజర్ నర్సవ్వతినితెలంగాణ రాష్ట్ర అద్దె బస్సు యాజమానుల సంఘం గౌరవ అధ్యక్షులు లక్కం ప్రభాకర్ ఆధ్వర్యంలో నర్సంపేట డిపో అద్దె బస్సు యాజమానులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల బొకే అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం యాజమానుల సమస్యలను డిఎం దృష్టికి తీసుకెళ్లడంతో డిఎం సానుకూలంగా స్పందించి, తప్పకుండా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అద్దె బస్సు యాజమానుల సంఘం అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్, వినయ్ రెడ్డి , దినేష్, ఫర్వేజ్ , భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారునికి అండగా నిలిచినా రాజుపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ప్రజాపక్షం/మంగపేట : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ములుగు జిల్లా మంగపేట మండల బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు సీనియర్ నాయకులు మల్లికంటి శంకర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. గురువారం వారి కుటుంబాన్ని స్థానికంగా ఉన్న రాజుపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి వారికి 45 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. మల్లికంటి శంకర్ కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలు అండగా ఉంటుందని తెలియజేసి మనోధైర్యం కల్పించి భరోసా ఇచ్చారు. జిల్లా యూత్ నాయకులు బాడిష నాగ రమేష్ జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి మండల సీనియర్ నాయకులు బండ్ల మధు ప్రసాద్, పోదా వెంకట్ రావు, చదలవాద సాంబశివరావు, సయ్యద్ హుస్సేన్, కర్రి శ్రీను, వసంత రెడ్డి, పల్లికొండ నరసింహారావు, నిమ్మగడ్డ ప్రవీణ్, ఎండి కౌసర్ పాషా, రాయ సాహెబ్, కర్రి శ్యాంబాబు, కోడెం రాము, ముళ్ళపూడి సత్యనారాయణ, కిరీటం విశ్వేశ్వరరావు మద్దిపాటి చిన్న పాల్గొన్నారు.

# రంగుల పాఠశాల....నీళ్ల కోసం ఎదురుచూపులు!

ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట ప్రభుత్వ పాఠశాల కొత్త హంగులతో మెరిసిపోతుంది. డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తయ్యింది. వంటగది సిద్ధమైంది. పాఠశాల భవనాలకు రంగులు వేసి చూడముచ్చటగా తీర్చిదిద్దారు. బయట నుండి చూస్తే కార్పొరేట్ పాఠశాలను తలపించేలా మారిపోయింది. కానీ ఈ అందాలన్నింటికి మధ్య ఒక చిన్న ప్రశ్న మాత్రం పెద్దగా కనిపిస్తోంది...తాగడానికి నీళ్లు ఎక్కడ? పాఠశాల గేటు ముందు ఉన్న హ్యాండ్ బోర్ మరమ్మత్తులను మాత్రం కాంట్రాక్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి మరిచిపోయినట్లున్నారు. కోట్ల రూపాయల పనుల్లో చిన్న బోర్ మరమ్మత్తు కనిపించకపోవడం ఆశ్చర్యంగా మారింది. భవనాలకు రంగులు వేయడం సులభమే కానీ విద్యార్థుల దాహం తీర్చే నీటి వసతిని కల్పించడం అంత కష్టమా అనే ప్రశ్న తల్లిదండ్రులు, గ్రామస్తుల నుండి వినిపిస్తోంది. డైనింగ్ హాల్ ఉంది. భోజనం ఉంది...కానీ చేతులు కడుక్కోవడానికి, నీళ్లు తాగడానికి సరైన సౌకర్యం లేకపోతే ఆ అభివృద్ధి ఏ మేరకు ఉపయోగపడుతుంది? అని వారు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల ప్రారంభమైన వేళ అధికారులు ఫోటోలు దిగడంలో బిజీగా ఉండగా, హ్యాండ్ బోర్ మాత్రం మరమ్మత్తుల కోసం ఎదురుచూస్తోంది. అభివృద్ధి పనుల జాబితాలో



రంగులు, గదులు, గోడలు చోటు దక్కించుకున్నా..తాగునీటి సమస్య మాత్రం చివరి పేజీలోనే మిగిలిపోయిందని గ్రామస్తులు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. గోడలకు రంగులు వేయడం కంటే పిల్లల గొంతులు తడపడం ముఖ్యమని అధికారులు ఎప్పుడూ గుర్తిస్తారో చూడాలంటూ గ్రామ ప్రజలు చురకలు అంటిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి హ్యాండ్ బోర్ మరమ్మత్తులు పూర్తి ఏసి విద్యార్థులు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పచ్చదనం పర్యావరణంలో అందరూ మొక్కలు పెంచాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ సోమయ్య

ప్రజాపక్షం/మంగపేట : తెలంగాణలో గురువారం నుంచి పచ్చదనం పెంపు పర్యావరణం పరిరక్షణలో భాగంగా మొక్కలు పెంచడం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వారి సహకారంతో మండలంలో వనమహోత్సవం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య హాజరై మొక్కలు నాటారు. అదే విధంగా ఈకార్యక్రమాన్ని మండలంలోని మంగపేట బోర్ నర్సాపురం కోమటిపల్లి గ్రామాలలో సంబంధిత అధికారులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పల్లె ప్రగతి హరిత తెలంగాణ" నినాదంతో గ్రామాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులతో విద్యార్థులతో కలిసి ఒక్క మొక్క నాటాలని సూచించారు. నాటిన మొక్కల సంరక్షణ బాధ్యత ఆ గ్రామాల పంచాయతీ అధికారులు సిబ్బందికి బాధ్యత అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెంచడం పంచాయతీరాజ్ శాఖ ప్రధాన బాధ్యత. ప్రతి గ్రామ పంచాయతీ కనీసం 1000 మొక్కలు నాటాలి. ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పెంపకం, సంరక్షణ చేపట్టాలి. అడవులను కాపాడటం, గ్రామాలను హరిత వనాలుగా మార్చడం మన



లక్ష్యం తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క దార్శనికతతో పంచాయతీరాజ్ శాఖ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. వన మహోత్సవం ద్వారా పల్లెల్లో పర్యావరణ సమతుల్యత సాధిస్తాం. అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది అందరూ భాగస్వాములు కావాలి అని గుమ్మడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, చాదా మల్లయ్య, ఎండి మైబుఖాన్, నూతనకంటి రాజు, కారుపోతుల నర్సయ్య, మసిరెడ్డి, వెంకటరెడ్డి, దామర సారయ్య, ఏపీవో అంకుష్, మంగపేట మండల కార్యదర్శి ఇంచార్జ్ సిహెచ్ రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే నిరసనలు

ప్రజాపక్షం/భూపాలపల్లి : చట్టాన్ని అతిక్రమించి హింసాత్మక చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి సీఐ డి. నరేష్ కుమార్ హెచ్చరించారు. ఇటీవలి కాలంలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు సంబంధించిన సమస్యలు, ఫీజులు, పరిపాలనా అంశాలు లేదా ఇతర అంశాలపై విద్యార్థి సంఘాలు, విద్యార్థి నాయకులు నిరసనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మీడియా కు ప్రకటన ద్వారా తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం రాజ్యాంగబద్ధంగా, శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం ప్రతి పౌరునికి ఉన్న హక్కుఅని, శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతఅని అయితే ఏదైనా విద్యా సంస్థ లేదా పాఠశాల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని భావించిన సందర్భంలో, సంబంధిత విద్యార్థి సంఘాలు, విద్యార్థి నాయకులు లేదా ఇతర వ్యక్తులు చట్టబద్ధమైన మార్గాల్లో మాత్రమే తమ నిరసనను తెలియజేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పాఠశాలలలోకి బలవంతంగా ప్రవేశించడం, విద్యాసంస్థల కార్యకలాపాలకు ఆస్తుల ధ్వంసం చేయడం, ఉపాధ్యాయులు లేదా యాజమాన్య ప్రతినిధులపై భౌతిక దాడులకు పాల్పడడం, బెదిరింపులు చేయడం, విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకం కలిగించే చర్యలకు దిగడం చట్టవిరుద్ధమైన చర్యలుగా పరిగణించబడతాయని పేర్కొన్నారు. ఘటనలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి వారిపై సంబంధిత చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

## నేడు బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం లక్కీ డ్రా

ప్రజాపక్షం/భూపాలపల్లి : 2026–27 సంవత్సరమునకు గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం పథకం క్రింద 1వ తరగతి, 5వ తరగతి లో ప్రవేశము కల్పించుటకు నేడు బెస్ట్ అవైలబుల్ లక్కీ డ్రా తీయడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు 1వ తరగతికి (41) సీట్లు, 5వ తరగతికి(43) కేటాయించిన సీట్లు తెలిపారు.

## భూపాలపల్లిలో దొంగల బీభత్సం

ప్రజాపక్షం/భూపాలపల్లి: జిల్లా కేంద్రం లోని మంజూనగర్ సమీపంలోని 9వ వార్డు శ్రీ వినాయక కాలని (వెంగళరావు కాలనీ) లో దొంగలు బీభత్సం సృష్టించారు. కాలనీలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు ముద్దమల్ల నరసింహస్వామి కుటుంబ సభ్యులు పనిమీద హైదరాబాదకు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి చోరీకి పాల్పడ్డారు.

## గురుకుల పాఠశాలలో శానిటేషన్ నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

ప్రజాపక్షం/రాయపర్తి: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో 2026...27 సంవత్సరానికి స్లీపింగ్‌తో పాటు శానిటేషన్ నిర్వహణ కొరకు అర్హత కలిగిన ఏజెన్సీల నుండి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లాకు కోఆర్డినేటర్ ఎస్ సరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ టెండర్ల దరఖాస్తు ఫారంలు ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు టిజిఎస్ డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల(బాలికలు) రాయపర్తి కార్యాలయంలో దరఖాస్తు ఫారంను వెయ్యి రూపాయలను చెల్లించి తీసుకోవాలని తెలిపారు. ఈఎండి 40వేలుగా నిర్ణయించబడిందని అన్నారు. ఎస్సి, ఎస్టిలకు ఈఎండిలో 40 శాతం మినహాయింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈఎండి మొత్తాన్ని సంబంధిత ప్రిన్సిపాల్ టిజిఎస్ డబుల్ ఆర్ఎస్ బాలికలు రాయపర్తి పేరు మీద ఎస్‌బిఐ బ్యాంక్‌లో డిడి రూపంలో చెల్లించవలెనని తెలిపారు. ఈ నెల 22 తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు టెండర్ల దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. 23న ఉదయం 11 గంటలకు సీల్డ్ టెండర్లను తెరవబడతాయని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మచారి ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాపాక పద్మ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. ప్రయివేట్ పాఠశాలలో అత్యధిక ఫీజుల భారాన్ని మోపి తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నాణ్యతమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు ఆలోచించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా ఉచిత అల్పాహార కార్యక్రమాన్ని చేపడుతుందని అన్నారు. తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చంద్రుగొండలో అభివృద్ధికి కొత్త అడుగు

ప్రజాపక్షం/నెక్కొండ: వర్షాకాలంలో బురదతో, ఎండాకాలంలో దుమ్ముతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన దారికి ఇక శాశ్వత పరిష్కారం లభించనుంది. నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులతో సుమారు రూ.5లక్షల వ్యయంతో గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి రాళ్లబండి రాంబాబు ఇంటి వరకు నిర్మించనున్న సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ బక్కి కవిత అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో రాజీ పడబోమని, గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానికులకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుద్ధ సంపత్, పంచాయతీ కార్యదర్శి వాసరి సుమన్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు బక్కి నరేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గోక అనిల్, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని పనుల ప్రారంభానికి శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి అంటే పెద్ద ప్రాజెక్టులే కాదు..గ్రామ ప్రజల నిత్య జీవితాన్ని సులభతరం చేసే ప్రతి చిన్న పని కూడా అభివృద్ధికే నిదర్శనమని చంద్రుగొండలో ప్రారంభమైన ఈ సిసి రోడ్డు పనులు మరోసారి చాటి చెబుతున్నాయి.

## నూతన గృహ ప్రవేశంలో తిరుపతి రెడ్డి

ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మందపూరి మహేందర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి గురువారం తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మురళీధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, చిన్నపాక ఎల్లయ్య, జినుగు రత్నాకర్ రెడ్డి, ఒరుగంటి వెంకన్న, ఖాజా మియా, చెడుపాక వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో దేవాలయాల నిర్మాణం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**ప్రజాపక్షం / పటాన్‌చెరు :** సింపనీ కాలనీలో రామాలయం, శివాలయం ,అమ్మవారి దేవాలయం ,బండల మల్లన్న దేవాలయం ఆవరణలో చౌడమ్మ దేవాలయం షాపింగ్ క్లాంపెక్స్ నిర్మాణాలకు శంకుస్థాపన ,సొంత నిధుల కేటాయింపు తన వంతు సహకారం అందించనున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఒక వైపు అభివృద్ధి ,మరోవైపు సొంత నిధులతో దేవాలయాలు మసీదులు, చర్చ్‌లు నిర్మిస్తూ ప్రజలో ఆధ్యాత్మిక భావం పెంపొందిస్తున్నారు. పటాన్‌చెరు శాసన సభ్యులు జిఎంఆర్ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక విలువల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆలయాల నిర్మాణం, పునర్నిర్మాణ కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తున్నారు. తాజాగా జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని సింపనీ కాలనీలో గురువారం ఉదయం శివాలయం,



రామాలయం, అమ్మవారి దేవాలయాల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం బండల మల్లన్న దేవాలయం ఆవరణలో చౌడమ్మ దేవాలయం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ నూతన దేవాలయాలు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు సొంత నిధులు అందిస్తున్నటు తెలిపారు. ప్రజలలో ఆధ్యాత్మిక భావం పెంపొందించడంలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గం వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా దేవాలయాలు,మసీదులు , చర్చిలు నిర్మిస్తూ పరమత సహనాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ ,దిశ కమిటీ సభ్యులు కాసాల సుదాకర్, సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, చంద్రశేఖర్, మల్లేష్, యాదవ్, విజయ్, వెంకటేష్, ధనరాజ్ గౌడ్, రాజు నాగమల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండలంలో ప్రైవేట్ బాట పట్టిన విద్యార్థులు




**ప్రజాపక్షం/కొల్చారం :** వేసవి సెలవుల అనంతరం జూన్ 15న పాఠశాలలు ప్రారంభమైనప్పటికి కొల్చారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు ఆశించిన స్థాయిలో లేదని తెలుస్తోంది. రాంపూర్, కిష్టాపూర్, అప్పాజిపల్లి, పోతంశెట్టిపల్లి, వెంకటాపూర్ గ్రామాల పాఠశాలల్లో పలువురు విద్యార్దులు ఇంకా బడులకు రాకపోగా, కొందరు ఉపాధ్యాయలు కూడా ప్రార్ధనా సమావేశాలకు గైర్హాజరైనట్లు సమాచారం. అదే సమయంలో పలు పాఠశాలల నుంచి విద్యార్థులు టీసీలు తీసుకుని ప్రైవేట్, గురుకుల, కస్తూర్బాగాందీ బాలికల విద్యాలయాలు, నవోదయ పాఠశాలల్లో చేరుతున్నట్లు తెలిసింది. ప్రభుత్వం బడిబాట కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను తెలియజేస్తున్నాప్పటికి ఆశించిన ఫలితాలు కనిపించడం లేదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## అంగన్‌వాడీ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం



**ప్రజాపక్షం/రేగోడు:** మండల కేంద్రంలోని కొత్వాల్ పల్లిలో గురువారం అంగన్‌వాడీ టీచర్ లావణ్య ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు

## కొండాపూర్, సదాశివపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సందర్శన



**ప్రజాపక్షం / సంగారెడ్డి /కొండాపూర్:** జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డా. లలితా దేవి గురువారం రోజు కొండాపూర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సదాశివపేట ఆర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ,సదాశివపేట బస్తీ దవాఖన సదాశివపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లతో పాటు జిల్లా ఆసుపత్రి టీ. హబ్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ఆరోగ్య సంస్థలలో నిర్వహిస్తున్న వైద్య సేవలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలు ఔషదాల లభ్యత ప్రయోగశాల సేవలు రికార్డులు ,రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు. రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి వాటిని ఎప్పటికప్పుడు సమీకరించాలని సిబ్బందికి సూచించారు. సదాశివపేటలోని వైద్య సంస్థలలో వైద్యాదికారులు మిడ్ లెవల్ హెల్త్ ప్రోవైడర్లు ,సూపర్వైజర్లు ,ఇతర సిబ్బందితో సమావేశమై ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సూచనలు చేశారు. ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు తదితర అసంక్రమణ వ్యాదుల కేసుల గుర్తింపు స్క్రీనింగ్ చికిత్స ఫాలో ఆప్‌ను మరింత పెంచాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో ని ఏ హబ్ సెంటర్‌ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న సేవలను పరిశీలించారు. టీ హబ్ సెంటర్‌లోని అన్ని విభాగాలను తనిఖీ చేసి రోగులకు అందుతున్న సేవల నాణ్యత వైద్య సదుపాయాలు రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబందిత అదికారులకు సూచించారు. ఆరోగ్య సంస్థలలో పరిశుభ్రత రోగులకు స్నేహపూర్వక సేవలు రికార్డుల సక్రమ నిర్వహణ ,అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సమర్ధవంతమైన అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి సిబ్బంది భాధ్యతయుతంగా పనిచేయాలని , ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సమన్వయంతో ముందుకు సాగాలని డీఎంహెచ్ఓ డా. కె లలితా దేవి సూచించారు.

## పగడ్బందీగా ‘సర్’ నిర్వహించాలి

### ఆర్‌డిఓ రమాదేవి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ఎస్ఐఆర్‌ను పకడ్బందీగా నిర్వహించాలని, మెదక్ ఆర్‌డిఓ రమాదేవి సూచించారు. నిజాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా బూత్ స్థాయి అధికారులకు తగు సూచనలు చేశారు. అలాగే పాఠశాల విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో మొక్కను నాటి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయ్యాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ రమ్యశ్రీ సంబంధిత అధికారులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ముందస్తు అరెస్ట్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** చలో హైదరాబాద్ సీఎం ఇంటి ముట్టడి టిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు అల్లాదుర్గం మండల బిఆర్ఎస్ నాయకులను గురువారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె గడ్డ నరసింహులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫ్లమైందని మండిపడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయక రైతులు నానా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని రైతులకు ఎలాంటి కష్టాలు ఉండవని పేర్కొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో.. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలంలోని కలేరాంతండాలో నూతనంగా నిర్మించిన జగదాంబ సేవాలాల్ మహరాజ్ ఆలయంలో నూతనంగా విగ్రహప్రతిష్ఠమహోత్సవానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. గిరిజనతండాలలో దేవాలయాలు నిర్మించడం శుభపరిణామమని అన్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ మాజీ కోఆప్షన్ మన్సూర్, సర్పంచ్ కాట్రోత్ సహదేవ్, మాజీ ఎంపీటీసీ వాణి రామ్మోహన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, సీనియర్ నాయకులు వేమారెడ్డి, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## గ్రామల్లో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత

### పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట్ :** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం డీఎల్పీఓ, ఎంపీడీఓ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ డబ్ల్యూ2026, గ్రామ పారిశుద్ధ్యం, నాలుగు రకాల చెత్త సేకరణ, నర్సరీల నిర్వహణ, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలుపై చర్చించారు. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ చెత్తను తడి, పొడి, శానిటరీ, ప్రమాదకర వ్యర్థాలుగా వేర్వేరుగా సేకరించాలని సూచించారు. నర్సరీల నిర్వహణ, మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించి వన మహోత్సవ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధి, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలులో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేయాలని డీఎల్పీఓ సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ క్రాంతి కుమార్, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలు సాగుచేయాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** భారత వాతావరణశా సూచన మేరకు ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాపాతం తక్కువగా నమోదు కారణంగా రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని ఏఓ లావణ్య రైతులకు సూచన చేశారు. అలాగే యూరియా తప్పండా యాప్ ద్వారా బుక్ చేసుకోవడానికి ఫోన్ నంబన్ సంబంధిత విస్తీర్ణ అధికారికి ముందుగానే అప్‌డేట్ చేసుకోవాలని రైతులను కోరారు. రైతులు రైతు గుర్తింపుఆర్డు నమోదు చేసుకోవాలన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సేన ఆధ్వర్యంలో జెండా పండుగ

### జిల్లా ఇంచార్జిలు చంద్రశేఖర్, రమేష్, నియోజకవర్గ ఇంచార్జి అజయ్




**ప్రజాపక్షం/పాపన్నపేట:** తెలంగాణ రాష్ట్ర సేన ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పాపన్నపేటలో ఝూండా పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండానుస్థానిక బస్టాండ్ వద్ద ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జిలు చంద్రశేఖర్, రమేష్, నియోజకవర్గ ఇంచార్జి అజయ్ మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పార్టీ పని చేస్తోందన్నారు. కవితక్క ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. అనంతరం పార్టీ జెండాకు వందనం చేసి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త అంకిత భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షించాలి

### సర్పంచ్ నాగుల స్రవంతి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ప్రతి ఓక్కరు మొక్కలు నాటి వాటిని సంరంక్షించి పర్యావరణాన్ని కాపాడాలని ఎన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ నాగుల స్రవంతి ప్రశాంత్‌గౌడ్ పిలుపునిచ్చారు. వన మహోత్సవం సందర్భంగా సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనాన్ని పెంపోందించే లక్ష్యంతో మొక్కలు నాటామని,మొక్కలు నాటడం వలన పచ్చదనంతోపాటు పర్యావరణాన్ని కూడా కాపాడవచ్చని అది మన అందరి బాధ్యత అన్నారు. విద్యార్థులు కూడా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్ గౌడ్,సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి నర్సింగారావు, వార్డు మెంబర్‌లు, ఎఎన్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీవో భవనానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో మంజూరైనటువంటి మహిళ శక్తి వివో భవనాన్ని గ్రామ సర్పంచ్ కుల్ల మోహన్ రావు గురువారం భూమిపూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్, మాజీ మార్కెట్ కమిటి డైరక్టర్, మార్కెట్ డైరక్టర్, సీఏ, పంచాయితి కార్యదర్శి, ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తిలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలను మంజూరు చేయించాలని గురువారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షుడు చిట్యాల సోమన్న మాట్లాడుతూ పాలకుర్తిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాశాలలు లేకపోవడంతో విద్యార్థులకు సుదూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేట్ కళాశాలల్లో చదువుకుంటున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇవ్వాలని కోరారు. పాలకుర్తి లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. వారి వెంట నాయకులు నాగయ్య, మదార్, సంపత్, ఇంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హ్యాకర్స్ జోన్ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలి



**ప్రజాపక్షం/ జనగామః** హ్యాకర్స్ జోన్ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిఐటియు జనగామ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. స్ట్రీట్ వెండర్లపై వేధింపులు ఆపాలన్నారు. గురువారం జజనగామ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వయించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ మాట్లాడుతూ జనగామ పట్టణంలో పండ్లు , కురగాయాలు, సోడా బండి తదితర తోపుడు బండ్ల సహాకారంతో చిరు వ్యాపారం చేసుకునే కార్మకులకు హాకర్స్ జోన్ లేకపోవడంతో రోడ్లపైనే విక్రయాలు కొనసాగిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపల్ అధికారుల వేధింపులు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాకారం లేకపోవడం వలన ఆర్థికంగా తట్టుకోలేక ప్రైవేట్ ఫైనాన్స్ ఉచ్చులోపడి దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు రోడ్లపై తోపుడుబండ్ల వ్యాపారులు చిరు వ్యాపారం చేసుకోనివ్వకుండా అభివృద్ధి పేరుతో ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బూడిద ప్రశాంత్, తోపుడుబండ్ల సంక్షేమ సంఘం కార్యదర్శి బండారు శంకర్, ఉపాధ్యాక్షులు సునిత, అశోక్, మల్లేష్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

### నీలం మధు ముదిరాజ్



**ప్రజాపక్షం / పటాన్‌చెరు :** నూతన దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని ఆద్యాత్మకతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నీలం మదు ముదిరాజ్ అన్నారు. గురువారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని జ్యోతిరావు పూలే కాలనీలో వెలసిన శ్రీ విజయదుర్గా పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శ్రీ శివ పంచాయతన సహిత నవగ్రహప్రతిష్టాపన మహోత్సవం మాజీ కౌన్సిలర్ కోల్లూరి భరత్ ఆద్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. జూన్ 16వ తేదీ నుండి 18 వ తేదీ వరకు మూడు రోజుల పాటు వేద పండితుల ఆద్వర్వంయలో ఈ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ముగింపు వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, పూర్ణాహుతి కార్యక్రమాలలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారికి ,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ భక్తిభావం అనేది మనుషులలో మానసిక ప్రశాంతతను సానుకూల శక్తిని నింపుతుందని పేర్కొన్నారు. గ్రామంలో ఇలాంటి దైవ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలందరికి ఆయురారోగ్యాలు, అష్టశ్వర్యాలు సిద్దిస్తాయని ఆకాంక్షించారు. ఇంతటి అద్భుతమైన ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాన్ని విజయవంతం చేసిన ఫౌండర్స్ కోల్లూరి అమృత సత్యయ్య దంపతులకు భరత్ ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భగవంతుని కృపాకటాక్షలు ,రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడు ఉండాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీశైలం యాదవ్, మాజీ కార్పోరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, సీనియర్ నాయకులు పార్టీ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, డాకూరి రామ్ మోహన్ రెడ్డి, లింగం ,మధుసూదన్ రవి చారి పాండు, బాబు గౌడ్ ,ఐలేష్ యాదవ్, ధరణి రాజు, రాజేష్, లక్ష్మ ణ్ ,కాంగ్రెస్ శ్రేణులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 'సర్' ప్రత్యేక హెల్ప్ డెస్క్ పరిశీలన

### కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ప్రజాపక్షం/ములుగుః** ఓటరు జాబితా సవరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను జిల్ల ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పరిశీలించారు. ఈ సందర్భంగా హెల్ప్ డెస్క్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, నమోదు, పరిష్కార విధానాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు అవసరమైన సమాచారం, మార్గదర్శకాలను సకాలంలో అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని, పేర్ల మార్పు, తొలగింపు, సవరణలకు సంబంధించిన దరఖాస్తును వేగవంతంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. హెల్ప్ డెస్క్‌కు వచ్చే ప్రజలకు మర్యాదపూర్వకంగా స్పందిస్తూ వారి సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ చంద్రశేఖర్, డిపిఆర్ఓ రఫిక్, అడిషనల్ పిడి శ్రీనివాస్, ఎన్నికల డిటి నితీష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సమతుల్యంగా ఉంటేనే మనుగడ

### ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/ జనగామ :** ప్రకృతి సమతుల్యంగా ఉంటేనే మనుగడ సాధ్యమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. గురువారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండ పరిధిలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో అటవి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా నాటిని మొక్కల్ని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. గత 10 ఏళ్లుగా ఈ కార్యక్రమం ద్వారా మొక్కలు నాటుతున్నామనిఇ, 50 శాతం మొక్కలు కూడా కాపాడుకోలేక పోతున్నామన్నారు. పాఠశాల ఆవరణలో నాటిన మొక్కల్ని కాపాడుకునే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. నాటిన మొక్కల్ని కాపాడుకునే బాధ్యత అటవీ శాఖ తీసుకోవాలన్నారు. ప్రకృతితోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందన్నారు. స్టేషన్‌ఘనపూర్ కస్తూరిబా పాఠశాలకు ప్పటికే 45 లక్షల రూపాయలు అభివృద్ధి పనుల కోసం ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు నిధులు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోమల, మార్కెట్ కమిటి చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వినయ్‌కుమార్, ఆర్‌డిఒ, డిఆర్‌టిఒ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కప్పతల్లి ఆట



**ప్రజాపక్షం/లింగాలఘణపురంః** మండలంలోని నెల్లుట్ల గ్రామంలో సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో కప్పతల్లి ఆట నిర్వహించారు. వరుణ దేవుడా కరుణించవా అంటూ, చిన్నారులకు, ఒక కట్ట తీసుకొని, కట్టెకు కొత్త గుడ్డలు కప్పను కట్టి, చిన్నారులకు కావడి ఏర్పాటు చేసి కప్పతల్లి ఆటను, ఉపాధి కూలీలు, రైతులు గ్రామ ప్రజలు, వాన దేవుని స్మరించుకుంటూ పాటలు పాడుతూ పుర గ్రామ వీధులలో తిరుగుతూ, అంబేద్కర్ విగ్రహం వద్ద, కప్పతల్లి ఆట ర్యాలీగా నిర్వహించారు. అనంతరం సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ, సకాలంలో వర్షం కురవడం వల్ల, రైతులకు ఇబ్బందిలో కలవకుండా, వర్షాలు కురవాలని వాన దేవుని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామర కావ్య ప్రభాకర్, వార్డ్ మెంబర్స్ కత్తి శ్రీవాణి, గ్రామ ప్రజలు, గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్‌లో కాంస్య పతకం సాధించిన మోక్ష



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** రాష్ట్ర స్థాయి అండర్ 15 బాలికల బాక్సింగ్ పోటీల్లో తన ప్రతిభను చాటి కాంస్య పథకం సాధించిన విద్యార్థి మోక్షకు అభినందన వెల్లువ వెల్లువెత్తుతుంది. జగదేవ్‌పూర్ మండలంలోని మునిగడప గ్రామానికి చెందిన గుర్రం మోక్ష ఇటీవల హైదరాబాద్ లోని షాదునగర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్ 15 బాలికల బాక్సింగ్ పోటీల్లో మోక్ష అత్యంత ప్రతిభ చాటి కాంస్య పతకాన్ని సాధించి సిద్దిపేట జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. కాగా రాష్ట్ర స్థాయిలో పతకం సాధించిన ఆ విద్యార్థిని ఉ పాధ్యాయులు, యువకులు అభినందించి మోక్ష రాష్ట్ర స్థాయిలో మ రిన్ని పతకాలు సాధించి గ్రామ ప్రతిష్టను నిలుపాలని ఆకాక్షించారు.

## వట్టిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండలంలోని వట్టిపల్లి గ్రామంలో నిర్మాణం పూర్తైన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు గురువారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ చింతల విద్యాధర్ లబ్ధిదారులతో కలిసి నూతన ఇళ్ల గృహ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాడూరి రాజేందర్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం ప్రారంభం



**ప్రజాపక్షం/ జనగామ :** జనగామ జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో మొక్కటు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లోగా టార్గెట్ పూర్తి చేయాలన్నారు. మొక్కలు నాటడడమే కాకుండా వాటిని పరిరక్షించుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. భావి తరాలకు సహజ సిద్దమైన వాయువును అందించేందుకు అటవి విస్తీర్ణాన్ని పెంచడం , గోబల్ వార్మింగ్‌ను తగ్గించేందుకు ప్రారంభమైన వనమహోత్సవ కార్యక్రమాన్ని జల్లాలో వివిధ శాఖల అధికారులు తమ లక్ష్యాలను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధజకారులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాదరణ చైల్డ్‌కేర్ ఇన్‌స్టిట్యూషన్‌ను సందర్శన



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని ప్రజాదరణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌ను జిల్లా అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థలో ఉన్న పిల్లలతో మాట్లాడి వారి సంక్షేమం, అవసరాలు, సమస్యలు, సంస్థ నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. పిల్లల సంరక్షణ, విద్య, ఆరోగ్యం, భద్రతల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పిల్లల సంక్షేమం, సంస్థ పనితీరును సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకురాలు గాదె పుష్ప రాణి, ఇంచార్జి పూజ తిమ్మారెడ్డి, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

### జూన్ 21న మహబూబాబాద్‌లో ఉద్యమకారుల అత్మీయ సదస్సు

### హాజరుకానున్న ఎమ్మెల్సీలు కోదండారామ్ అద్దంకి దయాకర్



**ప్రజాపక్షం/గూడూరు:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను అంకితం చేసి ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన గుర్తింపు న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమ నేతలు డిమాండ్ చేశారు. గూడూరు మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమ జేఏసీ మాజీ కన్వీనర్ డోలి సత్యనారాయణ టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనువాస్ లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గోన్న అనేక మంది కార్యకర్తలు జైలు శిక్షలు అనుభవించడమే కాకుండా ఆర్థికంగా సామాజికంగా తీవ్ర ఇబ్బదులు ఎదుర్కోన్నారని వారు పేర్కోన్నారు. ఉద్యమకారులకు సముచిత గుర్తింపు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధ్యయన కమిటిని స్వాగతిస్తున్నామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా అమలు చేయాలని కోరారు.ఉద్యమకారుల సమస్యలు వారి గుర్తింపు అంశాలపై చర్చించేందుకు ఈనెల 21న మహబూబాబాద్ పట్టణంలోని ఆర్తిగార్డెన్‌లో ఉదయం 10 గంటలకు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధ్యయన కమిటి సభ్యులు ఎమ్మెల్సీలు కోదండరాం అద్దంకి దయాకర్ ముఖ్య అతిథిలుగా హాజరుకానున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గోన్న వారందరూ ఈ సదస్సుకు హాజరై తమ వివారలను నమోదు చేసుకోవాలని ఉద్యమంలో పాల్గోన్న వారందరూ ఈసదస్సుకు హాజరై తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఉద్యమంలో పాల్గోన్నట్లు నిరూపిం,చే పత్రిక కథనాలు ఫోటోలు ఇతర ఆధారాలు ఉంటే వెంట తీసుకురావాలని సూచించారు.ఈసమావేశంలో సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య గూడూరు జేఏసీ కన్నీనర్ డాక్టర్ అంబాల అంబరీష్ కోఆర్డినేటర్ గుర్రపు యాకాంబ్రం కట్ట విఘ్ణు బానోత్ రవి కుమార్ బుచ్చిరాములు రాసాల శ్రీనువాస్ కిరణ్ తదితరులు పాల్గోన్నారు.

## గల్లీలో డ్రైనేజీ మట్టి పోశారు

### దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు

### సిపిఎం గోవిందరావుపేట మండల కమిటీ డిమాండ్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర గ్రామ పంచాయతీ పరిధీలోని ఐదవ వార్డులో ఏడు కొండలు బజార్ ప్రాంతంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సైడ్ డ్రైనేజీల నుంచి తీసిన మట్టిని రోడ్డు పై పోయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం గోవిందరావుపేట మండల కమిటీ పేరొంది గురువారం సిపిఎం మండల కమిటీ కార్యదర్శి సోమ మల్లారెడ్డి నాయకుడు పోదిళ్ల చిట్టిబాబు ఆధ్వర్యంలో ఐదో వార్డులోని రోడ్డును పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలకమండలి అధికార యంత్రాంగం పనితీరుపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు రోడ్డుపై గట్టి మొరం వేయాల్సిన చోట డ్రైనేజీ మట్టిని పోయడం వల్ల దుర్వాసన వ్యాపిస్తోందని మట్టిలో బీరు సీసాలు గాజు పెంకులు ప్లాస్టిక్ కవర్లు ఉండటంతో ప్రజలు రోడ్డుపై నడవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని ఆందోన వ్యక్తం చేశారు దుర్వాసన కారణంగా ప్రజలు రోగాల బారి న పడే ప్రమాదం ఉందని ప్రజల ఆరోగ్యాలను పణంగా గట్టి మొరం వేయాలని డిమాండ్ చేశారు ప్రజలు నమ్మకంతో ఓట్లు వేసి గెలిపిస్తే అభివృద్ధికి బదులుగా ఇలాంటి పనులు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు సిపిఎం పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటలు నిర్వహిస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి మురళి క్యాతం సూర్యనారాయణ మంచాల కవిత నిమ్మకంటి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## మన మహోత్సవానికి ఘన శ్రీకారం

### మరిమిట్ట అటవీ ప్రాంతంలో మొక్కల నాటే కార్యక్రమం ప్రారంభం



**ప్రజాపక్షం/గూడూరు:** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారరంభించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గూడూరు రేంజ్ పరిధిలోని మరిమిట్ట అటవీ ప్రాంతంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పూర్ణచందర్ రేంజ్ ఆఫిసర్ ప్రసాద్‌రావు ఉపాధ్యాయులు గ్రామస్థులు విద్యార్థులు పాల్గోన్ని మొక్కలు నాటారు. ఈసందర్భంగా రేంజ్ ఆఫిసర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ వర్షాకాలం మొత్తం మన హోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రకృతి సమతుల్యతను కాపాడడంతో కీలక పాత్ర పోసిస్తాయని పేర్కోన్నరు.విద్యార్థులు మొక్కలు ప్రాముఖ్యతను తెలుసుకొని ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని చెట్టుగా పెంచాలని పిలుపునిచ్చారు. గ్రామస్థులు కూడా మొక్కలు సంరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంఆర్పి రావు రమేష్ బుచ్చి బాబు సోమ సుధాకర్ స్వాతి విజయ మోహన్ ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్థులు పాల్గోన్నారు.

## కెసిఆర్ హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

### సాదుల శ్రీనివాస్ బి అజయ్ సారధి రెడ్డి గౌని ఐలయ్య డిమాండ్

### కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** గత పది ఏళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల నేతలు పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వామపక్షాల నేతలు సాదుల శ్రీనివాస్ బి అజయ్ సారధి రెడ్డి గౌని ఐలయ్య లు డిమాండ్ చేశారు. ఆర్టీసీ కేసులు నల్ల చట్టాల కేసుల లో గురువారం వాపక్షాలనేతలు కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కేసిఆర్ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది ఉద్యమకారులు మరియు ముఖ్యంగా సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, వామపక్ష పార్టీల నేతలపై అక్రమంగా కేసులు పెట్టి నిర్బంధానికి గురి చేశారన్నారు. అయినా కూడా బెదరకుండా రాష్ట్రవ్యాప్తంగా కెసిఆర్ పై తిరుగుబాటు చేశారని గర్వంగా తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని పెద్ద ఎత్తున పోరాటం చేస్తే అక్రమ కేసులు పెట్టి జైలకు పంపాడు వారు విమర్శించారు. మోడీ తీసుకువచ్చిన నల్ల చట్టాలు రద్దు చేయాలని పెద్ద ఎత్తున పోరాటం చేస్తే కేసులు పెట్టారని మహబూబాబాద్ జిల్లాలో వామపక్ష నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేసే వరకు పోరాటం ఆగదు వారు హెచ్చరించారు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల నేతల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కోర్టుకు హాజరైన వారిలో వామపక్ష పార్టీల నేతలు పెరుగు కుమార్, పల్లి నవీన్, గుణగంటి రాజన్న, వీరయ్య, ఆకుల రాజు, చొప్పరి శేఖర్, మంద శంకర్, ఎర్రోజు పద్మ, సమ్మెట రాజమౌళి, బాబు, ఎండి అలీమా, తండా మాధవి, తండ వినోద, రావుల రాజు, కాజా మియా, షంషీర్, శ్రీలత, రాములు, ఐలయ్య, రమేష్ బాబు, వెంకన్న, శ్రీనివాస్ కోర్టుకు హాజరైనారు

# ఇందరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి

### హౌసింగ్ ఏఈ ఎండి ఇసాక్ హుస్సేన్



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండలంలో తొందరగా ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని గోవిందరావుపేట మండ హౌసింగ్ ఏఈ ఇసాక్ హుస్సేన్ మీడియా సమీక్షంగా తెలిపినారు మండలంలో గురువారం నాడు పసర గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పర్యవేక్షించినారు మండలంలో 18 గ్రామ పంచాయతీలకు కలిపి 500 ఇండ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 180 పూర్తి అయ్యి ప్రజలు గృహప్రవేశాలు చేసినారు అని అన్నారు మిగితా 56 ఇండ్లు బేస్మెంట్లు లేవల్ లోనే ఉన్నాయని 165 ఇండ్లు స్లాబ్ లెవెల్ వరకు వచ్చి ఉన్నాయని 97 ఇండ్లు రూపింగ్ లెవెల్ వరకు వచ్చినాయని అన్నారు ఇంకా అసంపూర్తిగా ఉన్న 320 ఇండ్లు త్వరగా పూర్తి చేసుకుని బిల్లులు తీసుకోగలరు అని అన్నారు ఇప్పటివరకు గోవిందరావుపేట మండలంలో ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఎక్కడ ఎలాంటి సమస్యలకు తావు లేకుండా ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మించుకోవడం ఆనందంగా ఉంది అని అన్నారు సెకండ్ ఫేస్ కింద గోవిందరావుపేట మండలంలోని రంగాపూర్ గ్రామంలో నూతనంగా 27 ఇండ్లు మంజూరు అయినాయని వాటిని కూడా లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకునే విధంగా ప్రయత్నాలు చేసుకుంటున్నారని హౌసింగ్ ఏఈ అన్నారు.

## బీరెల్లి హైస్కూల్‌లో పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/తాడ్వాయి:** మండలంలోని బీరెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌లో గురువారం విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ జాజ విజయ చంద్రం హాజరై విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులంతా పుస్తకాలను సద్వినియోగం చేసుకొని శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యారంగ అభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాసాని అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు స్థలం కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

**ప్రజాపక్షం/తాడ్వాయి:** ములుగు జిల్లా కలెక్టర్ హేమత్ బోర్ఖడేను తాడ్వాయి మండలం జంపంగవాయి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తూరులో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కొరకై ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ కమిటీ అధ్యక్షులు గజ్జల ప్రసాద్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మేడారం లేదా స్థానిక పెట్రోల్ పంప్ పరిసర ప్రాంతాల్లో అనువైన స్థలాన్ని కేటాయించాలని ఈ సందర్భంగా వారు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ విగ్రహ ప్రతిష్టాపనకు త్వరలోనే స్థలాన్ని కేటాయిస్తామని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు స్థలం కేటాయించాలని కలెక్టర్ సానుకూలంగా స్పందించి స్థలం కేటాయిస్తా అనడం సంతోషకరమని కమిటీ అధ్యక్షుల గజ్జల ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యామ్ బాబు మాదిగ, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కార్యదర్శి గజ్జెల రాజశేఖర్, సహాయ కార్యదర్శి గజ్జెల మహేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గజ్జల నవీన్, అంబాల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ సహకారంతో పేదింటి కల సాకారం

### నూతన గృహప్రవేశంలో పాల్గోన్న సర్పంచ్ రాజునాయక్

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండల పరిధిలోని తీగలవేణి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం సహకారంతో నిర్మించిన నూతన గృహంలో అంగోత్ కాంతి సేవ్యా దంపతులు గురువారం గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ధరావత్ రాజు నాయక్ హాజరై రిబ్బన్ కట్ చేసి చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ పేద ప్రజల సోంత ఇంటి కలను నిజం చేయడంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.గ్రామంలోని ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో గ్రామ పెద్ద లు వేం పుల్లారెడ్డి ఉపసర్పంచ్ నాగుశోభ వార్డు సభ్యులు రమాలక్ష్మీ చక్రు బోడియా వీరన్న పాల్గోన్నారు.

## పడమటిగూడెంలో ఉచిత వైద్య శిబిరం..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** మండంలోని పడమటిగూడెం గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తొర్రురర్‌లోని మెడికవర్ ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు .ఈ శిబిరంలో సుమారు 400మందికి వైద్య పరీక్షలు నిర్వహిం చి ఆరోగ్య సలహాలు,సూచనలు అందించారు.స్థానిక సర్పంచ్ జక్కుల ఉప్పలయ్యఅధ్యక్షతన జరిగిన అవగాహన సమావేశంలో వైద్యులు ప్రజలకు ఆరోగ్య జగ్రత్తలపై సూచనలు చేశారు. మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని , ఒత్తిడిని తగ్గించుకుని ఆరోగ్యకరమైన జీవనవిధానాన్ని అలవర్చుకోవాలని డాక్టర్ సురేష్ ఈసందర్భంగా సూచించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ నవీన్ రెడ్డి, బాలవికాస కోఆర్డినేటర్ సుకన్య,మహిళ సంఘం సభ్యులు శ్రీలత, నాగలక్ష్మి, చాంద్వి, సభ్యులు యాకయ్య, సుజాత, ఆసియాబేగం, యాకన్న, వెంకటమ్మ, స్వామినాయక్, జక్కి లత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండలంలోని అమీర్‌నగర్ సర్పంచ్ నీలవేణి దశరథ్‌ను గురువారం రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్, మాజీ అధ్యక్షులు రవి, ఇనాయత్‌నగర్ సర్పంచ్ బానవత్ లలిత రాములునాయక్, ఉప సర్పంచ్ అనిల్, డీసీసీ కార్యదర్శి పొడెండ్ల సంజీవ్, గ్రామశాఖ అధ్యక్షులు భూమారెడ్డి, క్యాతం గంగారెడ్డి, లింబాద్రి, నర్సయ్య, రమేష్ శ్రావన్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఆధ్వర్యంలో అక్షరాభ్యసం

**ప్రజాపక్షం/రేగోడు:** మండల కేంద్రంలోని కొత్వాల్ పల్లి లో గురువారం అంగన్‌వాడీ టీచర్ లావణ్య ఆధ్వర్వంలో అక్షరాభ్యాసం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ఉన్నత అధికారుల అధేశాల మేరకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగిందని అన్నా రు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు

## బిఆర్‌ఎస్ నాయకులు ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** చలో హైదరాబాద్ సీఎం ఇంటి ముట్టడి టిఆర్‌ఎస్ పార్టీ పిలుపు మేరకు అల్లాదుర్గం మండల బిఆర్ ఎస్ నాయకులను గురువారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మండల టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె గడ్డ నరసింహులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్ర భుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫ్లమైందని మండిపడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయక రైతులు నానా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో వచ్చేది బిఆర్ ఎస్ ప్రభుత్వమే అని రైతులకు ఎలాంటి కష్టాలు ఉండవని పేర్కొన్నారు.

## కొల్చారం మండలంలో ప్రైవేట్ బాట పట్టిన విద్యార్థులు

**ప్రజాపక్షం/కొల్చారం :** వేసవి సెలవుల అనంతరం జూన్ 15న పాఠశాలలు ప్రారంభమైనప్పటికి కొల్చారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు ఆశించిన స్థాయిలో లేదని తెలుస్తోంది. రాంపూర్, కిష్టాపూర్, అప్పాజిపల్లి, పోతంశెట్టిపల్లి, వెంకటాపూర్ గ్రామాల పాఠశాలల్లో పలువురు విద్యార్థులు ఇంకా బడులకు రాకపోగా, కొందరు ఉపాధ్యాయలు కూడా ప్రార్థనా సమావేశాలకు గైర్హాజరైనట్లు సమాచారం. అదే సమయంలో పలు పాఠశాలల నుంచి విద్యార్థులు టీసీలు తీసుకుని ప్రైవేట్, గురుకుల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, నవోదయ పాఠశాలల్లో చేరుతున్నట్లు తెలిసింది. ప్రభుత్వం బడిబాట కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను తెలియజేస్తున్నాప్పటికి ఆశించిన ఫలితాలు కనిపించడం లేదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# భారీ వాహనాలతో ట్రాఫిక్ జామ్

**ప్రజాపక్షం / సిర్పూర్‌టి :** సిర్పూర్ టి మండల కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న భారీ వాహనాల రాకపోకల కారణంగా ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. ముఖ్యంగా మహారాష్ట్ర వైపు నుంచి వచ్చే లారీలు, ట్రక్కులు, ఇతర భారీ వాహనాలు పట్టణంలోని ప్రధాన రహదారులపై అధిక సంఖ్యలో సంచరిస్తుండటంతో తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. దీంతో ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని బస్టాండ్ ప్రాంతం, ప్రధాన కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, రైల్వే బ్రిడ్జి సమీపంలో వాహనాల రద్దీ కారణంగా గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. రద్దీ సమయంలో పాదచారులు రోడ్లు దాటడమే కష్టంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర వైద్య సేవలకు సంబంధించిన అంబులెన్స్‌లు కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడం ఆందోళన కలిగిస్తోంది. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు, స్థానిక పాలన యంత్రాంగం సమన్వయంతో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు పరిస్థితిలో గణనీయమైన మార్పు కనిపించడం లేదని వాపోతున్నారు. పట్టణంలో అక్రమ పార్కింగ్, రోడ్ల పక్కన నిలిపే భారీ వాహనాలు, ట్రాఫిక్ సిబ్బంది కొరత వంటి అంశాలు సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. భారీ వాహనాల ప్రవేశానికి నిర్దిష్ట సమయాలు నిర్ణయించడం, ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ సిబ్బందిని పెంచడం, అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవడం వంటి చర్యలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి సిర్పూర్ టి సారించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరుతున్నారు. అధికారులు తక్షణ చర్యలు చేపట్టకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశముందని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



### రైతు స్వరాజ్య వేదిక

**ప్రజాపక్షం/ నేరడిగొండ:** తెలంగాణ రాష్ట్ర రైతాంగం అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోందని, ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సాగు చేస్తున్న పంటలపై భుమిలేని కౌలు రైతులకు కూడా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని రైతు స్వరాజ్య వేదికి జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 28,763 మంది కౌలు రైతులు ఉన్నట్లు తమ సర్వేలో తేలిందని, ఈ సర్వే ప్రకారం కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు. జిల్లాలోని బ్యాంకుల ద్వారా ఒక కమిటీని వేసి, ఎల్ఈసీ కార్డుల ఆధారంగా కౌలు రైతులకు పంట రుణాలు అందేలా చూడాలని డిమాండ చేశారు. రైతులకు అడంగల్ పహానీలోని 16వ కాలమ్‌లో కౌలు రైతు పేరు ఉండే విధంగా 2011 భూ అధికృత వాస్తవ సాగుదారుల చట్టాన్ని అమలు చేయాలన్నారు. భూ యజమానితో సంబంధం లేకుండానే కౌలు రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందజేయాలని, పండించిన పంటను అమ్ముకోవడానికి వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు రోహిదాస్, చందర్, పరుశురాం, అనసూయ, నీలాబాయి పాల్గొన్నారు.

# మాజీ సైనిక సంక్షేమమే లక్ష్యంగా...

### తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ (రిటైర్డ్) ఎన్.ఆర్.బాబు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** దేశ రక్షణ కోసం తమ ప్రాణాల్ని పణంగా పెట్టిన సైనికుల వారి కుటుంబాల సంక్షేమానికి అన్ని విధాలా కృషి చేస్తామని మాజీ సైనిక సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ (రిటైర్డ్) ఎన్.ఆర్ .బాబు అన్నారు. గురువారం స్తానిక జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో మాజీ సైనిక కుటుంబాల సంక్షేమ అమలుపై పరిశీలనకై వచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలోని మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన సంక్షేమ పథకాల అమలులో కలిగే అవరోధాలను తొలగించుట, తదితర విషయాలపై జిల్లా న్యాయసేవ అధికార సంస్త ద్వారా చేపట్టిన కార్యక్రమాలను, సేవలను ఆ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యాక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారులు బి. రవిందర్, గంగామోహన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నుండి ప్యానల్ అడ్వకేట్ బాలరాజు, తెలంగాణ విశ్వవిద్యాలయం న్యాయశాఖ విద్యార్తిని పిఎల్‌వి వినీల, మాజీ సైనిక కుటుంబ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



# మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి:** మండలంలోని అమీర్‌నగర్ గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న మహిళ భవన నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు రాష్ట్ర కోఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల సంక్షేమం కోసం మహిళల ఉన్నతి కోసం సిఎం చేసిన కార్యక్రమాలను వాటినను సరిస్తున్న విధానాలకు ధన్యవాదాలు తెలిపారు. 30 లక్షలతో ఎరువుల గోదాం కూడా మంజూరు చేయటం జరిగిందని, పనులు కొనసాగుతున్నాయన్నారు. సేవలందించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్, మాజీ అధ్యక్షులు రవి, సర్పంచ్, ఉపసర్పంచ్



లులు లలిత రాములునాయక్, అనిల్, సంజీవ్, భూమారెడ్డి, గంగారెడ్డి, లింబాద్రి, నర్సయ్య, రమేష్, శ్రవణ్ పాల్గొన్నారు.

## ఎంఏ తెలుగు కోర్సు ప్రవేశాలకు ఈనెల 24 వరకు గడువు

### జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వరంగల్ ప్రాంగణంలోని జానపద గిరిజన విజ్ఞానపీఠంలో రెగ్యులర్ ఎం.ఏ తెలుగుకోర్సులో ప్రవేశం పొందడానికి ఈనెల 24 తేదీ లోగా దరఖాస్తు చేసుకో వచ్చునని జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పలు పీజీ కోర్సులకు సంబంధించిన ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగా వరంగల్ ప్రాంగణంలోని జానపద గిరిజన విజ్ఞానపీఠంలో 2026 2027 విద్యాసంవత్సరానికి ఎం.ఏ తెలుగుకోర్సులో ప్రవేశం పొందడానికి ఆసక్తి గల అభ్యర్థులు తెలుగు విశ్వవిద్యాలయం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వివరాలు WWW.teluguuniversity.ac.in, WWW. pstucet.org తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను 2026 జూన్ 24లోగా సాధారణ రుసుముతో, 2026 జూన్ 30 వరకు ఆలస్యరుసుముతో సమర్పించాలని తెలిపారు. వివరాల కోసం 9989417299, 9989139136. 7989385451 సెల్ నెంబర్ ల ద్వారా సంప్రదించాలని తెలిపారు.

## నేటి నుండి పాలంపేటలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన పూజలు

### 19 నుండి 24వ తేదీ వరకు వివిధ పూజలతో కార్యక్రమాలు

### 23న బోనంతో హాజరుకానున్న మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) :** 19 నుండి ఈ నెల 24 వరకు వివిధ పూజలతో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని ,శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవి, విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు మండలంలోని పాలంపేట గ్రామంలో అత్యంత అంగరంగ వైభవంగా జరగనున్నట్లు కార్యక్రమ కన్వీనర్ కారుపోతుల సత్యం తెలిపారు. నేడు గణపతి పూజ కార్యక్రమంతో ప్రారంభమై విగ్రహాల ఊరేగింపు ఉంటుందని 20వ తేదీన పూజలతో పాటు విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు సత్యం పేర్కొన్నారు. 21, 22 తేదీలలో వివిధ పూజల కార్యక్రమాలతో పాటు 23వ తేదీన బోనాల పండుగ కార్యక్రమం ఉంటుందని రాష్ట్ర మంత్రి సీతక్క బోనంతో హాజరుకానునట్లు తెలిపారు. 24 తేదీ రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిలో విందు చేసుకోవడంతో ప్రతిష్టాపన కార్యక్రమాలు ముగుస్తాయని సత్యం తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ దగ్గరి బంధువులతో కలిసి ప్రతిష్టాపన పూజలు జరిగే ప్రతీ కార్యక్రమానికి హాజరై సహకరించి దిగ్విజయం చేయాలని సత్యం కోరారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తరగతి గదిలోనే

### సర్పంచ్ బిల్ల యాదగిరి

**ప్రజాపక్షం / వేలేరు :** నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు అని రాబోయే భావితరాలకు విద్యార్థులు మార్గదర్శకంగా ఉండాలని కోరుతూ,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు పాఠశాల తరగతి గదులలోనే ఉందని హనుమకొండ జిల్లా వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు.గురువారం వేలేరు మండలకేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య ఆద్వర్యంలో విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం తెలుపుతూ పాఠ్యపుస్తకాలు,పంపిణీ చేశారు.ఈసంధర్భంగా సర్పంచ్ బిల్ల యాదగిరి మాట్లాడారు.గత పదవ తరగతి విద్యార్థులు 100/శాతం ఉత్తీర్ణత సాధించినందుకు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులను అభినందించారు,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తరగతి గదిలోనే ఉందని రేపటి భావిభారతావనికి మీరే నాంది అని కొనియాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే అర్హులైన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు.పాఠశాల అభివృద్ధికి నావంతు కృషిచేస్తానని తెలుపుతూ పాఠశాలలోని విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడలలో మంచి నైపుణ్యం సాధించి పాఠశాలకు,గ్రామానికి,కన్న తల్లి దండ్రులకు మంచే పేరు ప్రతిష్టలు తీసుకురావలని అన్నారు.